ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం : జెసి

కడప : 'స్పందన', 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాల ద్వారా అందే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జెసి తోపాటు డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మా ట్లాడుతూ ఫిర్యా దులను అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పార దర్శకంగా విచా రణ చేయాలన్నారు. అర్జీదారులకు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారాలను అందించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకట రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాస రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జెడి నాగేశ్వరరావు, హౌసింగ్, డ్వామా పీడీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో

భూకబ్జాలు అరికట్టాలని ధర్నా

పేదల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి - కడప అర్బన్

పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంటున్న భూకబ్జాలను అరికట్టాలని 15 ఏళ్ల కిందట సిపిఎం ఆధ్వర్యంలో పేదలు భూ పోరాటం చేసి నిర్మించుకున్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పోరుమామిళ్ల నిర్వాసితులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పించకుండా పాలకులు అధికారులు. తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. 15 సంవత్సరాల కిందట వేసుకున్న వారికి అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో వేసుకున్న కాలనీలలో మండల స్థాయి అధికారులు, విఆర్ఒలు, సర్వేయర్ అక్కడ ఉన్నటువంటి పేదలను బయటకు పంపించే పనిలో ఉన్నారని చెప్పారు. పట్టాలు రావని బెదిరింపు ధోరణితో అధికారులు పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా అధికారులు వ్యవహరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. పేదలు వేసుకున్న అందరికీ ఇళ్ల స్థలాలు, పక్కాగృహాల మంజూరు చేయకపోతే ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల సిపిఎం కార్యదర్శి భైరవ ప్రసాద్, స్థానిక నాయకులు ఇళ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పేదలు ఇంటి అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, నివాసముంటున్న వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్, పూసలవాడ సచివాలయాల వద్ద సోమవారం పేదలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ముడియం చిన్ని మాట్లాడుతూ పట్టణంలోని పేదలు సుందరయ్య కాలనీ, పూసలవాడ, జ్యోతిబసు కాలనీ, ఐలమ్మ కాలనీ, మహమ్మద్ కాలనీల్లో బాడుగలు కట్టలేక చాలీచాలని కూలితో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. వారికి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు భూకబ్జా దారుల చేతుల్లో ఉన్నాయని, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం స్పందించి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని కోరారు. అనంతరం ప్రజలు అర్జీలను సచివాలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగనపల్లి నాగార్జున, ఆంజనేయులు, బాల గురయ్య, రాయప్ప, రాజగోపాల్, అనంతమ్మ, బాలమ్మ మోక్షమ్మ, కైరున్‌బి, మస్తాన్ బి, ఫాతిమా, నాగమ్మ, గంప సుబ్బరాయుడు, ముస్తఫా, రాయప్ప, పాల్గొన్నారు.

బద్వేల్ : సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న పేదలు

హామీలు నిలబెట్టుకోవాలని జెసికి వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విద్యుత్ స్ట్రగుల్డ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ స్పందనలో జెసికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. నేరుగా వేతనాలు చెల్లించాలని, వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించాలని, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్, రెగ్యులేషన్ ఇంప్లిమెంట్ చేసి ఎనర్జీ అసిస్టెంట్లు జెఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులకులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో జరుగుతున్న పరిమాణాలు విద్యుత్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనను, అభద్రతాభావాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. ఒకే సంస్థలో రెండు రకమైన సర్వీస్ రెగ్యులేషన్స్ తీసుకురావడం, విద్యుత్ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే అంశం విద్యుత్ ఉద్యోగులు గమనించాలని చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని జిల్లా కేంద్రాలలో సర్కిల్ ఆఫీసుల వద్ద 8న ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. 12 నుంచి విజయవాడలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. స్ట్రగుల్ కమిటీ చేస్తున్న ఉద్యమాలకు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, స్ట్రగుల్ కమిటీ నాయకులు శివశంకర్, నాగసుబ్బయ్య, నాయబ్ రసూల్, ఎరుకల రెడ్డి, గంగయ్య, డి.పుల్లారెడ్డి పవన్ కుమార్, సురేంద్రబాబు, గోపి, శివ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

కడప అర్బన్ : బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్‌పి (అడ్మిన్) లోసారి సుధాకర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డిఐజిని కలిసిన ఎస్‌పి

కడప అర్బన్ : కర్నూలు రేంజ్ నూతన డిఐజిగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ విజయరావుని ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప

అవగాహన కల్పిస్తున్న జంతు విభాగాధిపతి డాక్టర్ పి. రవిశంకర్, డాక్టర్ వై. సావిత్రి

ప్రపంచ కేన్సర్ దినోత్సవం పుర స్కరించుకొని ప్రభుత్వ పురుషుల కళాశాల కడపలో జంతు శాస్త్ర విభాగం, జన విజ్ఞాన వేదిక, సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేన్సర్ పై ఛాయాచిత్ర అవగాహన కార్యక్రమం కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్‌కు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి అన్ని వర్గాల వారిని కబలిస్తున్న సమస్య కేన్సర్ ఆరోగ్య సమస్యలలో కెల్లా అతి ప్రమాదకరంగా మారిందని చెప్పారు. సమస్యను సకాలంలో గుర్తిస్తే ఆధునిక వైద్య పద్ధతుల వల్ల వ్యాధిని నియంత్రించవచ్చని చెప్పారు. చికిత్సతో కేన్సర్‌ను జయించవచ్చని పేర్కొన్నారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. రవి శేఖర్ మాట్లాడుతూ కేన్సర్ రాత్రికి రాత్రి వచ్చే వ్యాధి కాదు అది వస్తే కొన్ని సంకేతాలను పంపిస్తుంది వాటిని పట్టించుకోకపోతే వ్యాధి ముదిరి ప్రాణాంతకం అవుతుందని అన్నారు. సివి రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి తాను రూపొందించిన వివిధ ఛాయాచిత్రాల ద్వారా కేన్సర్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ డాక్టర్ వై. సావిత్రి, డాక్టర్ డి. వీర నాగేంద్ర కుమార్, జంతు శాస్త్ర అధ్యాపకులు. సైన్స్ క్లబ్ గౌరవ సలహాదారు డాక్టర్ బి. రామచంద్ర, జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

అన్నదానం చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

కడప : అన్నదానం గొప్పదని వైఎస్ జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాత రిమ్స్‌లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో తన తండ్రి కీ.శే. మలిరెడ్డి సుబ్బారెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడంతో ఎంతో ఆనందముందని చెప్పారు. భవిష్యత్తులో కూడా పేదలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలను తన తండ్రి సుబ్బారెడ్డి, తన సోదరుడు కీ"శే"మలిరెడ్డి శివానందరెడ్డి పేరు మీద కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శంకరాపురం అశోక్ కుమార్, వల్లి బాష (బొమ్మన్) సుబ్బరాయుడు, ఆర్‌కె నగర్ బాబు, మాధవరెడ్డి, ఆదరణ నిరాశయుల వసతి గృహనిర్వకులు విజయ్ బాబు, అనుష పాల్గొన్నారు.

రామరాజ్యం చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి- కడప అర్బన్

రామరాజ్యం తిరిగి రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాధవి అన్నారు. సోమవారం 11వ డివిజన్‌లో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మహిళలకు టిడిపి మేనిఫెస్టో పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు అవుతాయని చెప్పారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, అభివృద్ధిని నిర్వీర్యం చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేసిందని ఆమె మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు రాక పొరుగు రాష్ట్రాల్లో చాలీ, చాలని జీతాలకు పని చేస్తూ అష్ట కష్టాలు పడుతున్నారని చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లోకేష్ యువతకు హామీ ఇచ్చారని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుకు పట్టం కట్టాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, పల్లా రాము, డివిజన్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఎఎస్‌పి లోసారి సుధాకర్‌కు సత్కారం

ప్రజాశక్తి కడప అర్బన్

ఇటీవల అదనపు ఎస్‌పిగా కడపకు బదిలీ అయిన ప్రముఖకవి లోసారి సుధాకర్‌ను వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోలీసు గెస్ట్‌హౌస్‌లో అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి సత్కరించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ సుధాకర్ పోలీసుశాఖలో గొప్ప పాలనాధ్యక్షునిగా, సాహిత్యరంగంలో అద్వితీయకవిగా విశేష సేవలందిస్తున్నారన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన 'మహాసభలు' గురించి చర్చించినట్లు తెలియజేశారు. భవిష్యత్‌లో సంఘం నిర్వహించే పలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావలసిందిగా కోరినట్లు తెలిపారు. రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ లోసారి సుధాకర్ రచించిన 'మైనపు బొమ్మలు' కవితా సంపుటి యోగి వేమన విశ్వవిద్యాలయంతోపాటు పలు ఇతర విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశంగా ఉండడం హర్షణీయమన్నారు. కవి అయిన పోలీసు అధికారి అదనపు ఎస్‌సి హోదాలో కడపలో ఉండడం సాహితీవేత్తలకు మరింత ప్రోత్సాహాన్ని కలిగించే అంశమన్నారు. అనంతరం ఇటీవల 'రాయలసీమ నాటకరంగ వికాసం' పుస్తకానికి నంది పురస్కారాన్ని అందుకొన్న ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిని అదనపు ఎస్పీ లోసారి సుధాకర్ ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి లోసారి సుధాకర్‌పై రాసిన అభినందన పద్యాలను ప్రముఖ నటుడు వలసిగాండ్ల సుబ్బరాయుడు గానం చేసి వినిపించారు. కార్యక్రమంలో రచయిత జార్జి, నటుడు రామయ్య పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి - కడప

తమ నాయకుడు అంజాద్‌బాషాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగవని వైసిపి మహిళ నగర నాయకులు టి.పి. వెంకటసుబ్బమ్మ టిడిపి కడప నియోజకవర్గ నాయకురాలు మాధవిరెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. సోమవారం ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో నగరంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు చేశామని, ఈ విషయం నగర ప్రజలకు తెలుసునని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపికి పరాజయం తప్పదని పేర్కొన్నారు.

నేడు రోడ్డు భద్రతా వారోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి -కడప సిటీ

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రజా రవాణా అధికారి పి. గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కోటిరెడ్డి సర్కిల్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు పోలీసు పోలీసు సూపరింటెండెంట్ ఎల్.సుధాకర్, డిటిసి మీరా ప్రసాద్, ఆర్‌టిసి ఉన్నతా ధికారులు, ఉద్యోగులు, పలువురు సామాజిక కార్యకర్తలు హాజరు కానున్నట్లు తెలిపారు.

కోడూరు అసెంబ్లీ స్థానానికి చీకటి చార్లెస్ దరఖాస్తు

కడప : కోడూరు అసెంబ్లీ, రాజంపేట పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా సోమవారం విజయవాడలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా సేవాదళ్ చైర్మన్‌గా, 2017 లో పిసిసి సభ్యునిగా, 2018 జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించానన్నారు. అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దరఖాస్తు దాఖలు చేస్తున్న చీకటి చార్లెస్

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రానున్న సాధారణ ఎన్నికను ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా విధులను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, వైద్యం, విద్య, నాడు-నేడు పనుల పురోగతిపై కలెక్టర్ క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ మండలాల్లో బాధ్యతలు చేపట్టిన అధికారులు బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో పోలింగ్ స్టేషన్ల వారీగా సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సదుపాయాలను సంసిద్ధం చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధి నిర్వహణలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను ఇప్పటికే మొదటి దశలో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేశారని, అదే స్ఫూర్తితో మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలన్నారు. 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు సంబంధించి నివేదికల వివరాలు, క్యాంపులో సర్జరీల పెండింగ్, ఇకెవైసి పెండింగ్ మొదలైన అంశాలపై సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల అక్నాలెడ్జ్‌మెంట్ డెటాపై సమీక్ష నిర్వహించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో సంతృప్త స్థాయిలో నిర్వహించాలని, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు వెంటను పరిష్కార మార్గాలను చూపాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు, ప్రయారిటీ బిల్డింగుల పెండెన్సీ, కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ పథకం అమలు, అడుదాం ఆంధ్ర పోటీల ఫలితాలు తదితర అంశాలపై సమీక్షించారు. సంబంధిత శాఖలను పటిష్టం చేసి క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను సాధించేందుకు ఎంఎస్‌ఒలు, సిహెచ్‌ఒలు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, డిపిఒ ప్రభాకర్ రెడ్డి, బదిలీపై జిల్లాకు వచ్చిన కొత్త తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సిహెచ్‌ఒలు, ఎంఎస్‌ఒలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

యుఇఇయులోకి విద్యుత్ ఉద్యోగులు చేరిక

యుఇఇయులో చేరిన ఆయా సంఘాల విద్యుత్ ఉద్యోగులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆయా విద్యుత్తు ఉద్యోగ సంఘాల్లో పనిచేస్తున్న అనేకమంది విద్యుత్ ఉద్యోగులు సిఐటియులో చేరారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగ వివిధ సంఘాల నుంచి సిఐటియు అనుబంధ కార్మిక సంఘమైన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌లో ఉద్యోగులు చేరారు. నిరంతరం కార్మిక ఉద్యోగ శ్రేయస్సు కోసం విద్యుత్ సంస్థల పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్‌లో చేరినట్లు పేర్కొన్నారు. వీరితోపాటు సిఐటియు జిల్లా కోశాధికారి బి. లక్ష్మీదేవి ఉద్యోగులకు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఐటియు నాయకత్వంలో ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఉందని తెలిపారు. సిఐటియు నాయకత్వంలో ఏర్పడిన స్ట్రగుల్ కమిటీ సుదీర్ఘమైన విద్యుత్ కార్మికుల, ఉద్యోగుల సమస్యలపైన పోరాటం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. పోరాటాలకు ఆకర్షితులై యూనియన్‌లో చేరడం శుభపరిణామమని వారన్నారు. చేరిన వారిలో ఎస్. ఎలీషా, ధైర్యం, ఫోర్ మెన్, ఎస్. దేవదానం, లైన్ ఇన్‌స్పెక్టర్ కె. రవీంద్రనాథ్ రెడ్డి, ఎం. శివప్రసాద్, లైన్‌మెన్ ఎ. బ్రహ్మయ్య, జెఎల్ఎం శ్రీనివాసులు, ఆఫీస్ సబార్డినేట్, శంకర్ నాయక్, ఎనర్జీ అసిస్టెంట్, నిఖిలేష్, ఎనర్జీ అసిస్టెంట్, శ్రీనివాసులు షిఫ్ట్ ఆపరేటర్ యూనియన్‌లో చేరారు. వీరందరికీ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలిపారు. ఈనెల 8న స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు రెగ్యులర్ గ్రేడు - 2 జెఎల్ఎంలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి రెడ్డి, డిస్కాం అధ్యక్షులు ఎన్. శివశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నాయబ్ రసూల్, జిల్లా అధ్యక్షులు బి.ఎన్. నాగ సుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే.వీ. సురేంద్రబాబు, కడప డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపీనాథ చార్యులు, బి.శివ ప్రసాద్ రెడ్డి, రాజంపేట డివిజన్ నాయకులు ఎరుకల రెడ్డి పాల్గొన్నారు.

వేతనాల కోసం ఆర్‌టిపిపి ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆందోళన చేస్తున్న ఆర్‌టిపిపి ఉద్యోగులు

జనవరి నెల వేతనాలను ఫిబ్రవరి 5 తేదీ వచ్చినా చెల్లించకపోవడంతో ఆర్‌టిపిపిలోని అన్ని యూనియన్లు, అసోసియేషన్స్ ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగులు పవర్ గేటు వద్ద ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతీ నెలా వేతనాలు చెల్లించడంలో ఆలస్యం అవుతందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు వేతనాలు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. నాలుగు ఏళ్లుగా ఏనాడూ ఒకటో తేదీన వేతనాలు అందలేదని వాపోయారు. ఆర్‌టిపిపి విద్యుత్ ఉత్పత్తి లో ముందు వరసలో ఉందని బెస్ట్ ప్లాంట్ అవార్డు ఇచ్చారే కానీ అందుకు కారణమైన ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా ఉండడమేటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉద్యోగుల ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని సకాలంలో జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలు ఇచ్చే వరకు ధర్నాలు కొనసాగిస్తామని తెలిపారు.

కడప తహశీల్దారుగా శివప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

డిఆర్‌ఒను కలిసిన తహశీల్దార్

కడప మండల తహశీల్దారుగా ఎస్.శివప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండల తహశీల్దారుగా పని చేస్తూ బదిలీపై కడపకు వచ్చారు. అందరి సహకారంతో విధులను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. సిబ్బంది కూడా ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలని ఆకాంక్షించారు. అనంతరం డిఆర్ఒ గంగాధర్‌గౌడ్, ఆర్‌డిఒ జి.ఆర్. మధుసూదన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ దాదాపు ఐదేళ్ల సంవత్సరాలుగా పని చేసిన తహశీల్దారు శివరామిరెడ్డి బదిలీపై అనంతపురానికి వెళ్లారు.

కరాటేలో 'పవన్' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - కడప అర్బన్

బెంగుళూరు షోటోకాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన కెంపెగౌడ్ కప్ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలలో పవన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ట్రోఫీ సాధించారు. సోమవారం క్రీడారులను స్కూల్ అధినేత లెక్కల జోగిరామిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలలో 12 మంది పాల్గొనగా తమ విద్యార్థులు ట్రోఫీ సాధించారని పేర్కొన్నారు. 35 కిలోల పోటీలో ఎం.మేఘన, వి.విగ్నేష్ మొదటి స్థానంలో నిలిచి ట్రోఫిని గెలుచుకున్నారని తెలిపారు. ఎం.అనుఏంజెల్ 45 కిలలో విభాగంలో రెండవస్థానంలో నిలిచారని చెప్పారు. ఎం.కె.చైతన్య కుమార్ 50 కిలలో విభాగంలో మూడవ స్థానంలో నిలిచి ట్రోఫీ గెలుచుకున్నారని తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను కరాటే కోచ్ ఎం.విజయ్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి స్కూల్‌కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపు నిచ్చారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి

విభజన హామీలు విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో బిజెపి ప్రభుత్వ ఆంధ్ర రాష్ట్ర విభజన హామీలను విస్మరించిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవ త్సరాలలో విభజన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలలోనైనా విభజన హామీలు ప్రత్యేక హోదా, కడప ఉక్కు, రాయల సీమకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఏ ఒక్కటి అమలు చేయలేదని చెప్పారు. గడిచిన పార్లమెంటు సమావేశాలలో రాష్ట్రానికి న్యాయం జరుగు తుందని ఆశిం చిన ఆంధ్రులకు ప్రతి సారి మోసం చేస్తూ ఉన్నారని విమర్శి ంచారు. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయి, రాయితీలు ఇతర సౌకర్యాలు అన్ని లభిస్తాయని పేర్కొన్నారు. బిజెపి నాయకులు ఇచ్చిన హామీని మరిచి హోదా ముగిసిన అధ్యాయమని నక్క జిత్తుల మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అది ముగిసిన అధ్యాయంకాదని నిత్య సంజీవని అన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అని ముగ్గురు ముఖ్యమంత్రులు మారితే మూడు శిలా ఫలకాలు పడిన ఏకైక పరిశ్రమ కడప ఉక్కుకే దక్కింది అన్నారు. శిలా ఫలకాలు వేసినంత త్వరగా పరిశ్రమ ఏర్పాటులో పాలకులకు చిత్తశుద్ధి లేదు అన్నారు. కడప ఉక్కు వస్తే వెనుకబడిన రాయలసీమకు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ఫీజుబులిటి పేరుతో ఉక్కు పరిశ్రమను అడ్డుకుంటుందని చెప్పారు. పార్లమెంటులో ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్రంలోని వైసిపి, టిడిపి ఎంపిలు కేంద్రంతో కొట్లాడకుండా నిలదీయకుండా సిగ్గులేకుండా రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారన్నారు. బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రానికి ఇంత అన్యాయం జరిగితే ముఖ్యమంత్రి ,ప్రతిపక్ష నాయకుడు ఇద్దరూ బిజెపిపై ఒక్క ఖండన కూడా చేయకపోవడం ఘోరం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెట్టిన పార్టీలకు రాబోవు ఎన్నికలలో ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారు అన్నారు. సమావేశంలో నగర అధ్యక్షులు షేక్. షాకీర్ పాల్గొన్నారు.

నేడు చెన్నూరు మండల సర్వసభ్య సమావేశం

చెన్నూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి చీర్ల సురేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యంశర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య, తాగునీటి, డ్వాక్రా సంఘాలు, రోడ్లు భవనాలు, ఉపాధి హామీ, శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయము, గృహ నిర్మాణం, మొదలైన వాటిపైన చర్చిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల సమాచారాన్ని సేకరించి ఉండాలని అన్నారు. సమావేశానికి జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, కో - ఆప్షన్ సభ్యుడు సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు



డిఎస్‌పికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

డిఎస్‌పికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన టిడి యశ్వంత్‌కు జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఎన్నికల కాలంలో ఎలాంటి రాజకీయ వత్తిడికి గురికాకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మర్రి ప్రకాశ్, బాలాజీ చిన్న వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పదముత్తం రాజేష్, మైలవరం మండల అధ్యక్షులు తుపాకుల మహేష్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గంధం సునీల్, ఆయన బృందం, అవిటే శ్రీనివాసులు, చింత కుంట సురేంద్ర, దూల్ల గుర్రప్ప, నిమ్మకాయల పుష్పరాజు, అవిటే రవికుమార్, దేవకుమార్, దానియల్, దూల్ల ఐజయ్య, వారాధి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న వేర్పుల లక్ష్మి

అనాథ వృద్ధాశ్రమంలో అన్నం పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక మదర్ తెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం స్థానిక హనుమాన్ ఆటో ఫైనాన్స్ మేనేజర్ చాగలేటి వెంకటేష్ బాబు కుమార్తె చాగలేటి వేర్పుల లక్ష్మి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేశారు. వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చాగలేటి వెంకటేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది అనాథ వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈశ్వరయ్య, విజయభాస్కర్ రెడ్డి(బుజ్జి), మాస్, ఓబుల్‌రెడ్డి, మునీర్, చాను, విశ్వనాథరెడ్డి, ప్రభ, ఆశ్రమ నిర్వాహకులు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ వై.భూషణం తెలిపారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం రెవెన్యూ అధికారుల బదిలీలను చేపట్టింది. ఈ క్రమంలో జరిగిన బదిలీల్లో అనంతపురం జిల్లా గుంతకల్లు ఆర్‌డిఒ కార్యాలయంలో ఏఒగా పనిచేస్తున్న భూషణం చాపాడు తహశీల్దార్‌గా నియమితులయ్యారు.

తహశీల్దార్ వై.భూషణం

ముద్దనూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా ముద్దనూరు తహశీల్దార్‌గా బి.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన సంధ్యా మండలం నుండి బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ వెంకటేశ్వర్లు అనంతపురం జిల్లా గుమ్మఘట్ట మండలానికి వెళ్లారు.

బి.శ్రీనివాసులు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల తహశీల్దార్‌గా జి.సౌభాగ్యలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా పరిగి మండలం నుంచి ఆమె బదిలీ అయ్యారు. గతంలో తహశీల్దార్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావు తిరుపతి జిల్లాకు బదిలీపై వెళ్లారు.

జి.సౌభాగ్యలక్ష్మి

ఖాజీపేట: ఖాజీపేట తహశీల్దార్‌గా ఇ.వెంకటలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన ఉదయ భారతి ఎన్నికల బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ కార్యాలయం సిబ్బంది ఆమెకు ఘనస్వాగతం పలికారు.

ఇ.వెంకటలక్ష్మి

దువ్వూరు: దువ్వూరు తహశీల్దార్‌గా ఉమారాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి దగ్గరగా ఉంటానని తెలిపారు. స్పందన కార్యక్రమాలను వేగవంతం చేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

ఉమారాణి

గుండెపోటుతో ఎస్ఎస్ఎల్ డిజిఎం మృతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్ కంపెనీ డిజిఎం కురుబ నాగరాజు (50) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం రాత్రి ఛాతినొప్పి రావడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స చేయించుకున్నారు. తనకు ఆరోగ్యం బాగుండి ఏం పరవాలేదు అని వైద్యులు చెప్పి, మళ్లీ ఎస్ఎస్ఎల్ కంపెనీకి వెళ్లారు. రెండు గంటల తర్వాత ఛాతి నొప్పి ఎక్కువ రావడంతో స్థానికంగా మరో ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ ఆయనకు చికిత్స చేస్తుండగానే మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు హాస్పిటల్ వద్దకు వెళ్లి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక నాలుగురోడ్ల కూడలిలో అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్న గంగప్పను అరెస్టు చేసినట్లు ఎస్ఐ దస్తగిరి తెలిపారు. మండలంలోని కొర్రపాడు గ్రామానికి చెందిన గంగప్ప స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద అక్రమంగా 20 మద్యం బాటిళ్లు, 10 బీరు బాటిళ్లు కలిగి ఉండి విక్రయించేందుకు అమ్మకా ఉండగా పట్టుకుని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శేషారెడ్డి, యశోధ పాల్గొన్నారు.

ఖాదర్‌పల్లెలో గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధి లోని ఖాదర్‌పల్లె గ్రామంలో సోమవారం గడ్డివామి దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇస యతుల్లా అనే రైతుకు చెందిన 6 ఎకరాల వరిగడ్డి సుమారు 600 కట్టలు దగ్ధమయ్యాయి. ప్రమాద వశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో వరిగడ్డి అంటుకుంది. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు అప్రమత్తమై మంటలు అదుపులోకి తెచ్చారు. రైతుకు సుమారుగా రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎడారిని తలపిస్తున్న రహదారి

తరచూ ప్రమాదాలు - పట్టని అధికారులు

గూడెంచెరువు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న పడిపోయిన ఇసుక, అక్రమంగా గ్రావెల్ తోలుతూ మలుపు వద్ద ప్రమాదానికి గురైన ట్రాక్టర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముద్దనూరు రోడ్డు వంతెన, గూడెం చెరువు రోడ్డు, అంబవరం వైపు ఉన్న రహదారిపై పడిన ఇసుక ఎడారిని తలపిస్తోంది. ఈ దారుల్లో ప్రయాణించాలంటే హడలెత్తుతున్నామని ప్రజలు, వాహనదారులు పేర్కొంటున్నారు. పెన్నానది ఇసుకను జమ్మలమడుగు పట్టణం, గూడెంచెరువు, అంబవరం, పొన్నతోట, అంజనాపురం, గొరిగనూరు, దేవగుడి, పెన్నా సమీప గ్రామాల్లోని కొంతమంది రెండు నెలల నుంచి విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తున్నారు. గండికోట రోడ్డులోని గూడాదేవి చెరువు మట్టిని, రోడ్డు సమీపాన ఉన్న శుద్ధ గ్రావెల్‌ను మరికొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారు తగ్గు భూములను ఎత్తు చేసి ప్లాట్లు వేసేందుకు అధికంగా ట్రాక్టర్లతో తోలుతున్నారు. ఈ క్రమంలో మెయిన్ రోడ్డు 67 వజాతీయ రహదారి ఎక్కిన తర్వాత అటు ముద్దనూరు వైపు, ఇటు జమ్మలమడుగు పట్టణం వైపుకానీ రహదారికి ఇరువైపులా అధికంగా ఇసుక రాలి పోయిందంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని చెప్పాలి.

ఇసుక వాహనాల్లో అక్రమంగా రవాణా చేస్తున్నా పట్టించుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలున్నాయి. పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఆయా రూపాల్లో డబ్బులు అందుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఇక రోడ్డుపై పడిన ఇసుకతో ద్విచక్ర, పెద్ద వాహనాలు బ్రేక్ వేయాల్సి వచ్చినప్పుడు అదుపు తప్పుతున్నాయి. పలు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. గత శనివారం ట్రాక్టర్ అదపు తప్పి బోల్తా పడింది. సంబంధించిన అధికారులు ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాను నియంత్రించి, రోడ్డుపై ఉన్న ఇసుకను తొలగించాలని కోరుతున్నారు.

పంచముఖ వ్యూహంతో ఎన్నికలకు వెళతాం

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పంచముఖ వ్యూహం, 6 సూత్రాలతో ముందుకెళ్తామని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుకు తెస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమి చేస్తుందో కూడా చెబుతామన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా, నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.6 వేలు ఆర్థికసాయం చేస్తామన్నారు. ప్రత్యేకహోదా అమలు చేస్తామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజి అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, పోలవరం పూర్తి చేయడంతోపాటు విభజన చట్టంలో పేర్కొన అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రల్లో మాదిరి గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని తులసిరెడ్డి తెలిపారు.

రసాభాసగా బడ్జెట్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ బడ్జెట్ సమావేశం రసాభాసగా సాగింది. సమావేశం ప్రారంభమైన ఐదు నిమిషాలకే బడ్జెట్లోని అవకతవకలపై కౌన్సిలర్లు విరుచుకుపడ్డారు. కౌన్సిలర్ అలీ మాట్లాడుతూ దాదాపు రూ.1,30,000 వాహనాలకు సంబంధించి డీజిల్‌లో అవకతవకలు జరిగాయని, బిల్లులు చూపిస్తే గాని సమావేశం జరగనివ్వబోమని నిలదీశారు. రూ.కోటి 30 లక్షలు పెట్టి మున్సిపల్ కార్యాలయాన్ని కట్టారేకానీ ఫర్నిచర్‌కు కూడా గతి లేదన్నారు. ఈ కుర్చీలలో ఎవరైనా కూర్చుంటారా అంటూ కుర్చీలను పక్కకు నెట్టి కింద కూర్చొని, ఇలాగే సమావేశం నిర్వహించండి అంటూ అధికారులపై మండిపడ్డారు. టీ, బిస్కెట్ల కోసం వస్తున్నామా.. ప్రజలు కౌన్సిలర్లను చూసి నవ్వుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని జాతీయ రహదారిలో డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు కాంట్రాక్టర్ నీళ్లు పోస్తే వాటిని కూడా ఖర్చుల కింద చూపి డబ్బులు నొక్కేశారని ఆరోపించారు. కౌన్సిలర్ నాగిరెడ్డి మాట్లాడుతూ నగర పంచాయతీలో రూ.కోటి 17 లక్షలు నగదు నిల్వ ఉందని అధికారులు లెక్కలేసి చెబుతుంటే, వార్డులో వీధిలైట్లు వేయమని అడిగినా డబ్బు లేదని సమాధానం ఎందుకు చెబుతున్నారని నిలదీశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం బడ్జెట్ సమావేశం జరుగుతున్నదని, బడ్జెట్ సమావేశంలో సమస్యల గురించి చర్చించవద్దని, సమావేశం అనంతరం వాటిపై మాట్లాడాలని సభ్యులను కోరారు. అయినా వారు పట్టించుకోలేదు. వైస్ చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ అధికారులు వారికి కావలసిన నాయకులకు సంబంధించిన పనులను మాత్రమే కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిస్తే వాటిని తాము ఆమోదించాలా అంటూ ఎజెండా ప్రతులను చించేశారు. సమావేశం జరుగుతుండగానే మోపూరి థెరిస్సా, వర్రా చంద్రకళ, ఎర్రగుడి భాస్కర్, షేక్ అలీ నలుగురు కౌన్సిలర్లు రాజీనామా పత్రాన్ని కమిషనర్‌కు అందజేసి సమావేశం నుండి వెళ్లిపోయారు. అనంతరం రాజీనామా చేసిన కౌన్సిలర్లు మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో కౌన్సిలర్లపై చిన్నచూపు ఉందన్నారు. ఏ పనులు చేయడం లేదన్నారు. వారికి నచ్చిన కౌన్సిలర్ల వార్డులలోనే పనులు చేస్తున్నారని, వారికే మున్సిపాలిటీలలో ఉద్యోగాలు ఇస్తున్నారని విమర్శించారు. నాయకులు, అధికారులు కుమ్మక్కై, దొంగ బిల్లులు సృష్టించి దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. అనంతరం రాజీనామా చేసిన కౌన్సిలర్లను ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం వద్దకు పిలిపించి చర్చించడంతో గంటలోపే తమ రాజీనామాలు వెనక్కి తీసుకున్నారు. అధికారుల చర్యల వల్లే రాజీనామా చేశామని కౌన్సిలర్లు చెప్పడంతో నగర ప్రజలు అవాక్కయ్యారు. నాయకులపై అసమ్మతితో చేసిన రాజీనామాలను అధికారులపై నెపం మోపడంతో ప్రజలు నవ్వుతున్నారు. అధికారులు దోచుకుంటుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలేకానీ రాజీనామాలు చేయడం, వెంటనే ఉపసంహరించుకోవడం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు.



చించేసిన కౌన్సిల్ ఎజెండా ప్రతులు, రాజీనామా చేసిన కౌన్సిలర్‌తో చర్చలు జరుపుతున్న చైర్మన్

పేదల కాలనీపై నిర్లక్ష్యం తగదు

ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : అధికారులు, పాలకులు పేదల కాలనీలపై నిర్లక్ష్యం తగదని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.సత్యనారాయణ తెలిపారు. అమృత్‌నగర్‌లో లబ్ధిదారులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా.. అధికారులు, పాలకుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం రెవెన్యూ కార్యాలయ ముట్టడికి లబ్ధిదారులు, నాయకులు ప్రయత్నించారు. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న రాష్ట్రమంతా ఊర్లు నిర్మిస్తున్నానని చెబుతోందని, నాయకులు ఈ పేదల కాలనీలో మౌలిక వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేక పోతున్నారన్నారని ప్రశ్నించారు. మౌలిక వసతులు ఏర్పాటు చేసేవరకు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, లతా, హసీనా, షాబిర్, బాబు, పెంచల్ రెడ్డి, రఫీ, మధు, హుస్సేన్, బాషా, పార్వతి, రాములమ్మ పాల్గొన్నారు.

బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యేచే బస్సు షెల్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని అమ్మవారిశాల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం పుల్లగూర చిన్న గోవిందప్ప సతీమణి సుభద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రవి కుమార్, విక్రమ్‌కుమార్ నిర్మించిన బస్సు షెల్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, స్థానిక ప్రయాణికులకు సౌకర్యార్థం దాతలు బస్సు షెల్టర్ నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, ప్రొద్దటూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఖాళీల సంఖ్య పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ఖాళీల సంఖ్యను పెంచి డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న డిమాండ్ చేశారు. సోమవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వేంపల్లె అక్షర బాలికల కళాశాల విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిగో, ఇదిగో మెగా డిఎస్‌సి అంటూ ఊరించి నాలుగున్నర ఏళ్ల తర్వాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వనికే దక్కిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటిస్ విధానాన్ని తీసుకోరావడం ఏంటన్నారు. 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డిఎస్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

హుండీ ఆదాయం రూ.14 లక్షలు

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి హుండీల లెక్కింపులో 66 రోజులకుగానూ రూ.14,05,372, అన్నదానం హుండీ ద్వారా రూ.14,753, 8 గ్రాముల 200 మి.గ్రా బంగారం, 520 గ్రాముల 340 మి.గ్రా వెండి వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావలి క్రిష్ణతేజ, పాలక మండలి సభ్యులు, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్దన్, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఎపిజిబి మేనేజర్ అశోక్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

తహశీల్దార్ శిక్షణకు అసిస్టెంట్ కలెక్టర్

చాపాడు : అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను శిక్షణ నిమిత్తం మైదుకూరు తహసిల్దార్‌గా విధులు నిర్వహించుటకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం విధుల్లో చేరారు. ఎన్నికల విధులు నిర్వహించుటకు కర్నూలు జిల్లా బేతంచెర్ల తహశీల్దార్ వై.నరేంద్రనాథరెడ్డి మైదుకూరు తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) విద్యార్థులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నగరిగుట్ట, బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సంపత్‌కుమార్, జగన్నాథ్ సహకారంతో సోమవారం రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ల్యాబ్ టెక్నీషియన్, సేవాసమితి అధ్యక్షులు రాజును ఘనంగా సత్కరించారు.

ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాలి

చాపాడు : చాపాడులో మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారికి అనుసంధానమైన సర్వీస్ రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన శ్రీపతి నాగన్న, సుబ్బయ్య, కిశోర్ తహశీల్దార్ భూషణంకు వినతి పత్రం అందజేశారు. మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారికి సంబంధించిన స్థలంలో శ్రీపతి ప్రభాకర్, సుబ్బరాయుడు, లలితమ్మ అక్రమంగా నిర్మాణాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే ప్రాంతంలో బస్‌స్టాప్ ఏర్పాటుకు కూడా స్థలం కేటాయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన తహశీల్దార్ సర్వేయర్ సాయిలత, ఆర్ఐ ప్రమీళను పరిశీలనకు పంపగా.. అది ప్రభుత్వ స్థలంగా నిర్ధారించి, నిర్మాణాలకు పాల్పడుతున్న వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. కొలతలు వేసేందుకు రెవెన్యూ సిబ్బంది వచ్చిన సందర్భంలో వాగ్వాదం జరగడంతో పోలీసులు వచ్చి మందలించారు.

నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్.శ్రీనివాసరెడ్డి

ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగురుతుంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రానున్న ఎన్నికల్లో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరబోతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక 26వ వార్డు మాజీ కౌన్సిలర్ సీనియర్ టిడిపి నాయకుడు సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ ఇన్‌ఛార్జిజ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యఅతిథిగా శ్రీనివాసరెడ్డి 32వ వార్డులో పార్టీ 2వ కార్యాలయన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది టిడిపికి శుభపరిణామమన్నారు. తాము కూడా ఈ ఎన్నికలకు సంసిద్ధమని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కడప జిల్లా వ్యాప్తంగా టిడిపి ఎక్కువ సీట్లు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ రెడ్డి అని ఏడాది క్రితమే కడపకు వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించారని గుర్తు చేశారు. కడప ఎంపీ స్థానం కూడా తాము కైవసం చేసుకోనున్నామని తెలిపారు. టిడిపి, జనసేన కలయికలో దాదాపు 150 నియోజకవర్గాల్లో విజయకేతనం ఎగురవేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి కార్యాలయంలో నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఎమ్మెల్యే దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేందుకే ఇక్కడ కార్యాలయం ప్రారంభించామని శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, మాజీ కౌన్సిలర్ సీతారామరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబిబుల్లా, మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

వైసిపి పాలనకు చరమగీతం పాడుదాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మీ విలువైన ఓటుతో వైసిపి విధ్వంస పాలనకు చరమగీతం పాడాలని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు 9వ వార్డులో సోమవారం ఉదయం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అనే పేరుతో రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కనపడడం లేదన్నారు. మనతోపాటు మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే టిడిని రాష్ట్రంలో, నియోజవర్గంలో గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో సుబ్బరాయుడు, రామాంజనేయులు, వీరభద్రయ్య, సుబ్బరాయుడు, పుల్లయ్య, కళావతి, రవణమ్మ ఉన్నారు. కార్యక్రమంలో నవనీశ్వర్‌రెడ్డి, దేవగుడి యూత్ నాగేశ్వరరెడ్డి, కొండయ్య, దస్తగిరి, మునిస్వామి, మధు, దేవేంద్రరెడ్డి, దాడిశెట్టి శ్రీను, సురేష్, కిషోర్, ప్రశాంత్, హోసన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు నియోజకవర్గ సాంబయ్యగారి వీధిలో టిడిపి ఇన్‌ఛార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రవీణ్‌రెడ్డి భార్య మౌనిక, అక్క హరిత ప్రతి ఇంటింటికి తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 35 వార్డ్ సుబ్బు, 37 పొట్టిపాటి గంగాధర్, 41 వార్డ్ శూలం శివప్రసాద్, శూలం లక్ష్మీదేవి, మధుబాబు, దేవాంగ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నాగవేణి, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, ఆవుల దస్తగిరయ్య, భగసింగ్ కాలనీ పట్నం మాబాషా, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకా నగర్ కిట్టు, గంగా సుధాకర్ యాదవ్, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, హోటల్ మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోబీఘాట్‌లను తొలగించడంపై విచారణ చేపట్టండి

ఎర్రగుంట్ల : నగర పంచాయితీ పరిధిలోని కదిరివారిపల్లి రోడ్డులోని దోబీ ఘాట్‌లను తొలగించడంపై విచారణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణకు నగరంలోని రజకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. చందాలు వేసుకుని, కొంతమంది దాతల సాయంతో నీటి నిలువ కోసం నిర్మించుకున్న దోబీ ఘాట్‌లను తొలగించి ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. కదిరివారిపల్లె దారిలోని సబ్‌స్టేషన్ దగ్గర సర్వే నంబర్ 452 వంక పోరంబోకు స్థలంలో కులవృత్తికి దోబీ ఘాట్‌లు నిర్మాణం చేసుకున్నామని పేర్కొన్నారు. విచారణ చేసి తమకు న్యాయం చేయాలని రజకులు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు నిర్జి షరీఫ్, రజకులు ఎం.రాముడు, రామాంజనేయులు, చెంద్రాయుడు, బి.రాముడు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

బ్రహ్మంగారిమఠం : కేశాపురం సమీపంలోని యానాది కాలనీలో నిరుపేదలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు ముత్తుముల రామతులసి, ఎ.జయరాం, టి.హరి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA

I.P.No. 1/2024

Shaik Mohammed Rafi, S/o Ismail, Muslim, aged 52 years, Business, Resident of D. No. 4/ 693-A, Yerraguntla Village and Town, Mandal, Kadapa District, Presently residing at 9/41, Saipeta, Kadapa City and District, (Aadhar Card No. 3564 3999 5855), No Email-Id, Cell: 9391450556.

...Petitioner

Vs

1) R. Bala Subbanna, S/o. R. Sreenivasulu, Hindu, aged about 32 years, Business, residing at D.No. 4/650, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District. Cell: 9393240003.
2) G.M. Ameenuddin, S/o Sirajuddin, Muslim, aged about 48 years, Business, residing at D.No. 9/84-1, Saipeta, Kadapa City and District, Cell: 9676456502.
3) S. Khader Basha, S/o Ibrahim, Muslim, aged about 40 years, Bilsiness, residing at D.No.9/116, Al Nagar, Saipeta, Kadapa City and District. Cell: 9440772169.
4) S. Muneer, S/o Khajavalli, Muslim, aged about 55 years, Business, residing at D.No. 9/1-1, Al Nagar, Saipeta, Kadapa City and District, Cell:. 9502445975.
5) S. Allabakash, S/ o. Budan Saheb, Muslim, aged about 49 years, Business, residing at D.No. 9/12-4, Al Nagar, Saipeta, Kadapa City and District. Cell: 94407 72333.
6) B. Gurrappa, S/o Balaiah, Hindu, aged about 35 years, Business, Residing at D. No. 13/520, Y.V. Street, Kadapa City and District, Cell: 9440563877.
7) S.Mahaboob Bee, W/ o Khader Basha, Muslim, aged about 55 years, Housewife, Residing at D.No.4/640, Shanthi Nagar, Yerraglintla ToWn and Mandal, Kadapa District, Cell: 9885338071.
8) V. Rami Reddy, S/o Konda Reddy, Hindu, aged about 40 years, Business, Residing at D.No. 5/110, Maheswara Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9000547973.
9) S.Khaja, S/o Pakkeraiah, Muslim, aged about 35 years, Business, Residing at D.No.6/111-1, Steeramulapeta, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9381206837.
10) N.Venkata Ramana, S/o Subbarayudu, Hindu, aged about 29 years, Agriculture, Resident of D. No. 2/38, Nallingayapalle Village, Yerraguntla Madnal, Kadapa DiStrict, Cell: 9059171885.
11) S. Dastagiri, S/o Masthan, Dudekula, aged about 60 years, Agricuiture, Resident of D. No. 5/ 28, Rasheeda veedhi, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9866941664.
12) M. Ramachandra Reddy, S/o Veera Reddy, Hindu, aged about 58 years, Agriculture, Residing at D.No. 1/45, Kotthapalli Village, Muddanur Mandal, Kadapa District. Cell : 9441035985.
13) P. Prasad, S/o Gangaiah, Hindu, aged about 35 years, Business, Residing at D. No. 4/641, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9550063235.
14) Y. Chinna Subba Reddy, S/o Pedda Subba Reddy, Hindu, aged about 45 years, Business, Resident of D. No. 4/535, Mahathma Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9949692279.
15) Y. Pedda Subba Reddy, S/o Pedda Subba Redy, Hindu, aged about 58 years, Cultivation, Resident of D. No.4/555, Reddy Colony, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9704206746.
16) O.Ravi, S/o Anjaneyulu, Hindu, aged about 60 years, Agriculture, Resident of D.No. 4/600, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9502504742.
17) P. Sailaja, W/o Prasad, Hmdu, aged about 45 years, Housewife, Residing at D. No. 4/ 630, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District, cell: 9440969642.
18) S. Mabuvalli, S/o Peeru Saheb, Muslim, aged about 55 years, Business, resident of D. No; 4/640, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District; Cell: 9948804182.
19) B. Lakshmi Devi, W/o Subbarayudu, Hindu, aged about 40 years, Housewife, Residing at D. No. 4/400-1, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa Distrkt, Cell: 9063339281.
20) P. Chinna Subbarayudu, S/o Subbaiah, Hindu, age.cl about 50 years, Business, Residing at D.No. 4/501, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa District, Cell: 9000869179.
21) P. Pedda Subbarayudu, S/o Subbaiah, Hindu, aged about 60 years, Business, Residing at D. No. 4/690-1, Shanthi Nagar, Yerraguntl.a Town and Mandal, Kadapa District, Cell: 9121029977.
22) Shaik Riyaz, S/o Sattar Basha, Muslim, aged about 35 years, Business, Residing at D. No. 4/ 623-A, Shanthi Nagar, Yerraguntla Town and Mandal, Kadapa, District, Cell: 8688863500.
23) N. Narasimha Reddy, S/o Subba Reddy, Hindu, aged about 60 years, Agriculture, Residing at D. No.4/333, Reddy Colony, Yerraguntla Town and Mandal,Kadapa District, Cell: 9989834859.

...Respondents

నోటీసు

పైన తెలిపిన పిటిషన్‌ను పిటిషనర్ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ నందు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల సదరు కోర్టు నందు వాయిదా రోజున అనగా 13-2-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గాని వకీలు ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

పి.గంగాధర్, B.Sc., B.L., అడ్వకేట్, కడప.